TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 54 | ఆదివారం 21 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## తెలంగాణలో జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ

- సర్ ప్రధాన ఉద్దేశం ఇదే.. ఆందోళన వద్దు
- జులై 31న ఓటర్ల డ్రాఫ్ట్ జాబితా విడుదల
- ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి
- అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల
- ఇందులో రాజకీయ ప్రేమేయం ఏమీ ఉండదు
- రాష్ట్రంలోని ప్రతీ పౌరునికి ఎన్యూమరేషన్ ఫాం
- సీఈవో సుదర్శన్ రెడ్డి

వివరాలు 2లో..

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో) సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జూన్ 15 నుంచి జూన్24 వరకు సన్నాహక ప్రక్రియ జరుగుతుందని.. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫాం అందజేసే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. మిస్అయిన వారికి ఫాం 6తో మరోమారు ఎన్యూమరేట్ ఫాం అందజేసే అవకాశం ఉందన్నారు. జులై 31న ఓటర్ల డ్రాఫ్ట్ జాబితా విడుదల చేస్తామని, జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు.

# ఇక గ్రూపులు లేవు..



### షిండే నేతృత్వంలోనిదే అసలైన శివసేన..

2 లో..

### అమిత్ షా సంచలన వ్యాఖ్యలు

మహారాష్ట్ర రాజకీయాల్లో మరోసారి పెను తుఫాను చెలరేగింది. శివసేన(ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) పార్టీలో తీవ్ర తిరుగుబాటు వ్యూహాలు నడుస్తున్నాయనే వార్తల నడుమ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇవాళ(శనివారం) చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. శివసేన(ఖదీు)లో ఇక ఎలాంటి గ్రూపులు లేవని, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే నేతృత్వంలో నడుస్తున్నదే ఏకైక అసలైన శివసేన అని ఆయన స్పష్టం చేశారు. కొల్హాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### ఒడిశాలో భారీగా

## అభివృద్ధి ప్రాజెక్టులు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ శంకుస్థాపనలు

పహడ్‌పూర్‌ను ప్రధాని మోదీ సందర్శించారు.

ఈ గ్రామాన్ని వేగంగా అభివృద్ధి చేసి 'సోలార్ విలేజ్'గా మారుస్తాం

గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌరశక్తి

వివరాలు 2లో..





### బంగ్లాదేశ్‌లో హిందువుల నిరసన.. ఢాకాలో భారీ ర్యాలీ

బంగ్లాదేశ్‌లో మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగాయి. శ్రీరాముడి చిత్రంపై చెప్పు ఉంచి తమ మతవిశ్వాసాలను అవమానించారంటూ రాజధాని ఢాకాలో హిందువులు కాగడాలు, కొవ్వొత్తులతో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున నినదించారు. ఉత్తర గాయిబంద జిల్లాలో శ్రీశ్రీ రాధాగోవింద దేవాలయ కమిటీ 81 అడుగుల శ్రీరాముడి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు రంగంలోకి దిగింది.

2

### ఆస్తుల పరిరక్షణ కోసమే హైడ్రా..

## డిజాస్టర్ కోసం కాదు: రంగనాథ్



2

హైడ్రాపై దుష్ప్రచారం జరుగుతోందని.. పనిగట్టుకుని తమను కొందరు బద్నాం చేస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ఉండాలని తెలిపారు. దోపిడీకి గురికాకుండా ఉండాలని ప్రత్యేక తెలంగాణ కోసం ఇక్కడి ప్రజలు కొట్లాడారని తెలిపారు. హైడ్రా ద్వారా లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడామని వివరించారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్ వేదికగా రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. హైడ్రా ద్వారా 600 ఆపరేషన్స్ పూర్తి చేశామని తెలిపారు.



2

### పోక్సో కేసులో బండి భగీరథ్‌కు ఊరట.. మధ్యంతర బెయిల్ మంజూరు

### సర్‌పై అప్రమత్తంగా ఉండాలి..

## లేకపోతే నష్టపోతాం

2



సర్ పై అప్రమత్తంగా లేకపోతే అనేక రకాల సమస్యలు ఎదుర్కోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు(శనివారం) పై ముఖ్య కార్యకర్తలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఖమ్మం నియోజకవర్గంలో 3,02,800 ఓట్లు ఉంటే అందులో సగం ఓట్లు కూడా మ్యాపింగ్ కాలేదన్నారు. లక్షన్నరకు పైగా ఓట్లు పోయే పరిస్థితి కనపడుతోందన్నారు. ఇప్పటికైనా అప్రమత్తం కావాలని.. ప్రతి ఒక్క ఓటుని కాపాడుకోవాలన్నారు.

# తెలంగాణలో జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ

సర్ ప్రధాన ఉద్దేశం ఇదే.. ఆందోళన వద్దు

జులై 31న ఓటర్ల డ్రాఫ్ట్ జాబితా విడుదల

ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ

అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల

ఇందులో రాజకీయ ప్రేరేపితం ఏమీ ఉండదు

రాష్ట్రంలోని ప్రతీ పౌరునికి ఎన్యూమరేషన్ ఫాం

సీఈవో సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో) సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జూన్ 15 నుంచి జూన్24 వరకు సన్నాహక ప్రక్రియ జరుగుతుందని.. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫాం అందజేసే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. మిస్అయిన వారికి ఫాం 6తో మరోమారు ఎన్యూమరేట్ ఫాం అందజేసే అవకాశం ఉందన్నారు. జులై 31న ఓటర్ల డ్రాఫ్ట్ జాబితా విడుదల చేస్తామని, జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు సీఈవో వెల్లడించారు. ఓటరు జాబితాలో ప్రస్తుతం ఎక్కడ ఓటు ఉందో అదే అడ్రస్‌కు ఎన్యూమరేషన్ ఫాం వస్తుందని సీఈవో తెలిపారు. ఆ అడ్రస్‌లో ఓటరు లేకపోతే అతని ఓటు అక్కడ తొలగించబడుతుందన్నారు. ప్రస్తుతం ఉంటున్న అడ్రస్‌తో మళ్లీ ఓటరు ఫాం8తో ఓటును ఎన్రోల్మెంట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ూ×= ప్రధాన ఉద్దేశం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడమని.. ఓటర్లను తొలగించడం కాదు స్పష్టం చేశారు. 24 ఏళ్లుగా ఇక్కడ ఓటర్ జాబితా శుద్ధి జరగలేదన్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది మృతి చెంది ఉంటారని.. కొందరు వలస వెళ్లి ఉంటారని తెలిపారు. వాటన్నింటినీ సరి చేయడమే ూ×= ఉద్దేశమని చెప్పారు. ఇందులో రాజకీయ ప్రేరేపితం ఏమీ ఉందన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పౌరునికి ఎన్యూమరేషన్ ఫాం ఇస్తారని తెలిపారు. కులం, మతంతో సంబంధం లేకుండా అందరికీ ఫాం ఇస్తారన్నారు. ఎన్యూమరేషన్‌లో ముస్లిం, హిందూ అనే వ్యత్యాసం ఉండదని చెప్పారు. ఒక వర్గం ఓట్లు తొలగిస్తారనే ఆందోళన అవసరం లేదని సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.

# ఇక గ్రూపులు లేవు..

## షిండే నేతృత్వంలోనిదే అసలైన శివసేన.. అమిత్ షా సంచలన వ్యాఖ్యలు

కొల్హాపూర్, అన్వేషనేత్రం ప్రతినిధి

మహారాష్ట్ర రాజకీయాల్లో మరోసారి పెను తుఫాను చెలరేగింది. శివసేన(ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) పార్టీలో తీవ్ర తిరుగుబాటు వ్యూహాలు నడుస్తున్నాయనే వార్తల నడుమ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇవాళ(శనివారం) చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. శివసేన(ఖదీ)లో ఇక ఎలాంటి గ్రూపులు లేవని, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే నేతృత్వంలో నడుస్తున్నదే ఏకైక అసలైన శివసేన అని ఆయన స్పష్టం చేశారు. కొల్హాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### 'షిండే గ్రూప్' అనాల్సిన అవసరం లేదు

సభను ఉద్దేశించి అమిత్ షా మాట్లాడుతూ.. 'గతంలో మనం ఏకనాథ్ షిండే పేరును ప్రస్తావిస్తూ 'శివసేన షిండే గ్రూప్' అని పిలవాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఎలాంటి గ్రూపులు లేవు. ఒకే ఒక్క శివసేన ఉంది. అది షిండే నేతృత్వంలోనిదే' అని ప్రకటించారు.అంతకుముందు కొల్హాపూర్‌లోని ప్రముఖ మాతా అంబాబాయి ఆలయాన్ని సందర్శించిన అమిత్ షా.. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోయే ఆలయ ఆధునీకీకరణ, కారిడార్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'వికాస్ భీ, విరాసత్ భీ(అభివృద్ధి, వారసత్వం)' అనే సంకల్పంతోనే దేశంలో సాంస్కృతిక



పునరుజ్జీవనం జరుగుతోందని, మహారాష్ట్రలోని అన్ని జ్యోతిర్లింగాలు, శక్తి పీఠాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తోందని అమిత్ షా ఈ సందర్భంగా చెప్పారు.

### ఉద్ధవ్ ఠాక్రే పార్టీలో 'ఆపరేషన్ టైగర్'

మరోవైపు.. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన(ఖదీ) తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ఆ పార్టీకి చెందిన పలువురు పార్లమెంట్ సభ్యులు సమూహంగా ఏర్పడి ఏకనాథ్ షిండే వైపు వెళ్లేందుకు సిద్ధమయ్యారని, దీనికి 'ఆపరేషన్ టైగర్'అని పేరు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలు ఉద్ధవ్ వర్గంలో తీవ్ర కలకలం రేపుతున్నాయి. పార్టీ ఎంపీల బహిరంగ అసమ్మతి, బెదిరింపులు, చట్టపరమైన చర్యల హెచ్చరికలతో ఉద్ధవ్ శిబిరంలో కలవరం మొదలైంది.

### ఎంపీలకు షోకాజ్ నోటీసులు – అనర్హత వేటు హెచ్చరిక

ఢిల్లీలో ఇటీవల ఉద్ధవ్ ఠాక్రే పక్షం అత్యవసరంగా నిర్వహించిన పార్లమెంటరీ పార్టీ సమావేశం ఈ చీలికను స్పష్టం చేసింది. ఆ పార్టీకి మొత్తం 9 మంది లోక్‌సభ ఎంపీలలో ముగ్గురు(అరవింద్ సావంత్, అనిల్ దేశ్‌రాయ్, రాజభావు వాజే) మాత్రమే హాజరయ్యారు. మిగిలిన ఆరుగురు నాగేష్ ఆష్టికర్, సంజయ్ దేశ్‌ముఖ్, సంజయ్ జాదవ్, సంజయ్ దినా పాటిల్, ఓంప్రకాష్ రాజేనింబాల్కర్, భావుసాహెబ్ వాక్‌చౌరే ఈ సమావేశానికి హాజరు కాలేదు. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన శివసేన చీఫ్ విప్ అనిల్ దేశాయ్, గైర్హాజరైన ఆరుగురు ఎంపీలకు 'షోకాజ్' నోటీసులు జారీ చేశారు. వారికి కేవలం 24 గంటల గడువు ఇచ్చారు. నిర్ణీత సమయంలోగా వారు లిఖితపూర్వకంగా సరైన కారణాలు చెప్పకపోతే, వారు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్నట్లు భావిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా, భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం) ప్రకారం వారిపై లోక్‌సభలో అనర్హత వేటు వేయడానికి చర్యలు తీసుకుంటామని నోటీసులో స్పష్టం చేశారు. ఉద్ధవ్ వర్గంలో ఎంపీల తిరుగుబాటు ఊహాగానాలు నిజమవుతున్న తరుణంలో, అధికారిక శివసేన షిండేదేనంటూ అమిత్ షా చేసిన తాజా ప్రకటన మహారాష్ట్ర రాజకీయాలను ఊహించని మలుపులు తిప్పే అవకాశం కనిపిస్తోంది.

# బంగ్లాదేశ్‌లో హిందువుల నిరసన.. ఢాకాలో భారీ ర్యాలీ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

బంగ్లాదేశ్‌లో మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగాయి. శ్రీరాముడి చిత్రంపై చెప్పు ఉంచి తమ మతవిశ్వాసాలను అవమానించారంటూ రాజధాని ఢాకాలో హిందువులు కాగడాలు, కొవ్వొత్తులతో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున నినదించారు. ఉత్తర గాయిబంద జిల్లాలో శ్రీశ్రీ రాధాగోవింద దేవాలయ కమిటీ 81 అడుగుల శ్రీరాముడి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు రంగంలోకి దిగింది. అయితే, అతివాదుల నుంచి బెదిరింపులు రావడంతో కార్యక్రమం వాయిదా పడింది. ఈ నేపథ్యంలో తాజాగా కొందరు అవమానకర చర్యలకు దిగడంతో పరిస్థితి మరోసారి ఉద్రిక్తంగా మారినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో ఢాకాలో వేల మంది హిందువులు నిరసనకు దిగారు. పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో జై శ్రీరామ్ అని నినదిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీకి తరలి రావాలన్న హిందూ మహాజ్యోత్ సంస్థ పిలుపు మేరకు శుక్రవారం సామాన్య ప్రజలు, ఇతర హిందూ సంఘాలు షహబాగ్ కూడలికి పెద్ద సంఖ్యలో వచ్చారు. అక్కడి నుంచి నేషనల్ ప్రెస్ క్లబ్ వరకూ ర్యాలీగా వెళ్లారు. ప్రెస్‌క్లబ్ ముందు భారీ మానవహారంతో నిరసన తెలిపారు. మరికొంత మంది ఢాకా రిపోర్టర్స్ యూనిటీ భవనం ముందు నిరసన చేపట్టారు. రంగపూర్‌లో నిరసన తెలిపిన వారిని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. మైనారిటీలు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం మౌనంగా ఉంటోందని నిరసనకారులు ఆరోపించారు. తమ మతవిశ్వాసాలను అవమానించిన వారిని 72 గంటల్లోగా అరెస్టు చేయాలని అల్టిమేటమ్ జారీ చేశారు. లేని పక్షంలో నిరసనలు మరింత తీవ్రమవుతాయని హెచ్చరించారు.

# ఒడిశాలో భారీగా అభివృద్ధి ప్రాజెక్టులు

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ శంకుస్థాపనలు

## పహాడ్‌పూర్‌ను ప్రధాని మోదీ సందర్శించారు.

## ఈ గ్రామాన్ని వేగంగా అభివృద్ధి చేసి 'సోలార్ విలేజ్'గా మారుస్తాం

## గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌరశక్తి

మయూర్‌భంజ్(ఒడిశా), అన్వేషనేత్రం ప్రతినిధి

రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒడిశాలోని మయూర్‌భంజ్‌లో జరిగిన 'వికాస్ రా ధారా, ఒడిశా సారా' బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడిశా సర్వతోముఖాభివృద్ధి కోసం దాదాపు రూ.47,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం రోజే ఈ కార్యక్రమం జరగడం విశేషం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం సందర్భంగా ఆమె స్వగ్రామమైన పహాడ్‌పూర్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ గ్రామాన్ని వేగంగా అభివృద్ధి చేసి 'సోలార్



విలేజ్'గా మారుస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌరశక్తి అందుతుంది. ఒడిశాలోని ప్రసిద్ధ కోణార్క్ సూర్య దేవాలయానికి ఉన్న గుర్తింపు తరహాలోనే, పహాడ్‌పూర్ గ్రామం కూడా ప్రపంచపటంలో పునరుత్పాదక ఇంధన కేంద్రంగా సరికొత్త గుర్తింపును పొందుతుందని ప్రధాని పేర్కొన్నారు.

### పారిశ్రామిక ప్రగతి, 'ఉత్కర్ష్ ఒడిశా'

ఒడిశాలోని సహజ వనరులను ఆర్థిక అవకాశాలుగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రధాని తెలిపారు. రాష్ట్రంలో భారీగా పారిశ్రామిక వృద్ధి జరుగుతోందని, అంతర్జాతీయ, దేశీయ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో 'ఉత్కర్ష్ ఒడిశా' ప్రచారం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన కొనియాడారు. కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా వారిని సాధికారత వైపు నడిపించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ పునరుద్ఘాటించారు. గిరిజన పిల్లలకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ స్కూళ్లను ప్రారంభించామని తెలిపారు.

### సంస్కృతి, సంప్రదాయాలకు గౌరవం

అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి పహాడ్‌పూర్ గ్రామంలోని 'సంతాలీ జాహిరా', 'హో జాహిరా' అనే పవిత్ర వనాలలో సంప్రదాయ పూజలు, ఆచారాలు నిర్వహించి దేశ శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ప్రస్తుతం ఒడిశాలో పండుగ వాతావరణం నెలకొందని, గత వారమే 'గాన్ పర్వా' పండుగను ఘనంగా జరుపుకున్నారని, అలాగే జగన్నాథ రథయాత్ర, బరిపద రథయాత్ర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. ఈ ఉత్సవాల మధ్య 'ప్రజాస్వామ్యం, అభివృద్ధి' అనే పండుగ కూడా ఇక్కడ నడుస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# ఆస్తుల పరిరక్షణ కోసమే హైడ్రా.. డిజాస్టర్ కోసం కాదు: రంగనాథ్

హైదరాబాద్,

హైడ్రాపై దుష్ప్రచారం జరుగుతోందని.. పనిగట్టుకుని తమను కొందరు బద్నాం చేస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ఉండాలని తెలిపారు. దోపిడీకి గురికాకుండా ఉండాలని ప్రత్యేక తెలంగాణ కోసం ఇక్కడి ప్రజలు కొట్లాడారని తెలిపారు. హైడ్రా ద్వారా లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడామని వివరించారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్ వేదికగా రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. హైడ్రా ద్వారా 600 ఆపరేషన్స్ పూర్తి చేశామని తెలిపారు. చట్టం అందరికీ ఒకటేనని... హైడ్రా ఎవరికీ పక్షపాతంగా వ్యవహరించదని స్పష్టం చేశారు. హైడ్రా డిజాస్టర్ కోసం కాదని.. ఆస్తుల పరిరక్షణ కోసమేనని తేల్చిచెప్పారు. సోషల్ మీడియాలో తమపై అసత్యాలు చెబుతున్నారని అన్నారు.

ప్రభుత్వ ఆస్తులను కాపాడుతున్నాం..

ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో రాష్ట్ర సర్కార్ హైడ్రాకి ఫ్రీడం ఇచ్చిందని రంగనాథ్ వెల్లడించారు. పార్టీలకు అతీతంగా తాము పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో ఫాతిమా కాలేజీ లాగా చాలా స్కూల్స్, కాలేజీలు ఉన్నాయని ప్రస్తావించారు. హైడ్రాకి ఎంఐఎం, కాంగ్రెస్ అందరూ ఒకటేనని తేల్చిచెప్పారు. హైడ్రా ఎప్పుడూ సైలెంట్‌గా ఉండదన్నారు. హైడ్రా రాత్రికి రాత్రి నిర్మాణాలను కూలగొడుతుందనేది తప్పుడు ప్రచారమని తెలిపారు. గుడిసెలు వేసిన చోట మీడియాని తీసుకెళ్లి చూపించామని... అప్పుడు ఉన్నదాని కంటే వంద గుడిసెలు ఎక్కువగా పెరిగాయని.. దాని వెనకాల కొన్ని శక్తులు ఉన్నాయని చెప్పుకొచ్చారు. గుడిసెలు వేసిన చోట జెన్యూన్‌గా ఉన్నాయా? లేదా? పరిశీలించి... డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మంచి చేయాలంటే కొందరికి చెడు జరుగుతుంది..

హైడ్రా రాకపోతే... ఇప్పుడు ఉన్నవి కూడా కనపడకుండా పోయేవని రంగనాథ్ తెలిపారు. ఈ నెల 9వ తేదీన భాగ్యనగరంలో కురిసిన వర్షానికి సిటీ అతలాకుతలం అయిందని అన్నారు. లక్షమందికి మంచి చేయాలంటే కొందరికి చెడు జరుగుతుందని తెలిపారు. హైడ్రా తప్పు ఉంటే తప్పకుండా క్షమాపణ అడుగుతామని చెప్పారు. హైడ్రా చాలా నేర్చుకుందని, చాలా పనులు పూర్తి చేసిందని... తప్పులు జరిగితే.. సరి చేసుకుంటూ ముందుకెళ్తుందని వివరించారు. హైడ్రా సెటిల్‌మెంట్లకు అడ్డాగా కాకుండా.. రాజకీయాలకు అతీతంగా ముందుకు పోతుందని స్పష్టం చేశారు. ప్రజలకు నమ్మకం, విశ్వాసం కలిగేంచే విధంగా హైడ్రా పని చేస్తోందని రంగనాథ్ పేర్కొన్నారు.




మా ప్రియతమ నాయకులు మాజీ మంత్రి, రాజకీయ చాణక్యుడు, తెలంగాణ పెద్దన్న, నాగార్జున సాగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కుందూరు జానారెడ్డి సార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు

# తరాలు మారిన తరగని 'రాజనీతి'



తరతరాలుగా అదే 'కీర్తి'
గల్లీ లో 'బడి సార్' గా మొదలైన ప్రస్థానం...
రాష్ట్ర రాజకీయాలలో 'పెద్ద సారు' గా ఆయన స్థానం...
ప్రభుత్వశీ ఏదైనా "పెద్దలు ఒక్కరే"
సుదీర్ఘ ప్రజా నాయకులు,అజాత శత్రువు రాష్ట్ర రాజకీయ నాయకులందరి అభిమాన నాయకులు లిపెద్దలు, మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు

# నకిరేకల్ నియోజకవర్గంలో వేగంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు : గుత్తా సుఖేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి

## ఉరుమడ్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం




**నల్లగొండ, జూన్ 20 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు పేర్కొన్నారు.

ఈరోజు నకిరేకల్ నియోజకవర్గం పరిధిలోని ఉరుమడ్ల గ్రామంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని, అలాగే రూ.5 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని వారు ప్రారంభించారు.

విద్య, ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. యువతలో పఠనాసక్తి పెంపొందించేందుకు గ్రామ స్థాయిలో గ్రంథాలయాల ఏర్పాటు అత్యంత అవసరమని వారు అభిప్రాయపడ్డారు. అనంతరం గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరాన్ని వారు ప్రారంభించారు. గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ఇలాంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. పేద ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ట్రస్టులు, సేవా సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు తెలిపారు.

# ఆశా వర్కర్లకు 18 వేల ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలి -- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.డి. సలీం డిమాండ్

**నల్లగొండ, జూన్ 20 ( అన్వేషనేత్రం ప్రతినిధి):**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, ఇతర హామీలను తక్షణమే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.డి. సలీం డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. మహేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లకపాక రాజు, సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు హాజరై మాట్లాడారు. ఆశా వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న పారితోషికాలు విడుదల కాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి ఈఎంఐలు చెల్లించలేక ఆశా వర్కర్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని తెలిపారు. ప్రతి నెలా పారితోషికాలు ఒకటవ తేదీ లోపు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలుగా ఆశా వర్కర్లు గ్రామీణ, పట్టణ పేద ప్రజలకు ఆరోగ్య




సేవలు అందిస్తున్నప్పటికీ, ఇప్పటికీ వారికి చట్టబద్ధమైన సౌకర్యాలు, కనీస గ్యారంటీ వేతనం లేకుండా పని చేయాల్సి వస్తోందని విమర్శించారు. 2023 సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజుల పాటు ఆశా వర్కర్లు చేసిన నిరవధిక సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఎన్నికల మేనిఫెస్టోలో వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత వంటి హామీలు ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా అమలు చేయలేదని ఆరోపించారు. రూ.50 లక్షల ఇన్సూరెన్స్, రూ.50 వేల మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పీఆర్సీ, ఏరియర్స్, లెప్రసీ, ఎన్నికల డ్యూటీ భత్యాలు వంటి అనేక బకాయిలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి, నాయకులు కవిత, సైదమ్మ, పార్వతమ్మ, రాధిక, మణెమ్మ, స్వర్ణ, ఇందిరా, అనిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

### నల్లగొండ టూ టౌన్‌కు కొత్త ఎస్ఐగా డి. సైదాబాబు బాధ్యతలు స్వీకరణ

**నల్లగొండ, జూన్ 20 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**




నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా డి . సైదాబాబు బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కఠిన అధికారిగా గుర్తింపు పొందిన ఆయనను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు టూ టౌన్‌కు బదిలీ చేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎస్ఐ సైదాబాబు మాట్లాడుతూ, చట్టాన్ని అతిక్రమించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. టూ టౌన్ పరిధిలో అక్రమ కార్యకలాపాలకు తావులేదని గట్టి హెచ్చరిక జారీ చేశారు. గంజాయి విక్రయాలు, పేకాట స్థావరాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రౌడీషీటర్ల కదలికలపై 24 గంటల పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై పీడీ యాక్ట్ సహా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, ఫిర్యాదులకు తక్షణ స్పందన ఉంటుందని హామీ ఇచ్చారు.

# సీఎం బహిరంగ సభ ఏర్పాట్లు వేగవంతం -- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిశీలన



**నల్గొండ, జూన్ 20 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో త్వరలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి ఎవఅఫ్ రెడ్డి శుక్రవారం జిల్లా యంత్రాంగ అధికారులతో కలిసి పరిశీలించారు. సభా వేదిక, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సభ నిర్వహణకు సంబంధించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు

# నల్లగొండలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ, జూన్ 20 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

నల్లగొండ జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఒకేషనల్ జూనియర్ కళాశాలను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈరోజు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కళాశాలలో ఉన్న వివిధ సమస్యలను అధ్యాపకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కళాశాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

# తుంగతుర్తి శాసనసభ్యులు గౌశ్రీ మందుల సామేలు

గారి తేదీ: 21.06.2026 ఆది వారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.

1. ఉదయం 10:30 గంటలకు తుంగతుర్తి మండల కేంద్రంలోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తుంగతుర్తి యందుతేదీ .22-06-26 సోమవారం నాడు నాగారం మండలం పణిగిరి గ్రామంలో రాష్ట్ర పర్యాటక,ఎక్సైజ్,సంస్కృతిక ఉ పురావస్తు శాఖ మాత్యులు గౌరవ శ్రీ జూపల్లి కృష్ణ రావు గారు పర్యటించున్నశీదున మరియు తేదీ.

24-06-26 న బుధవారం నాడు నూతన్ కల్ మండలంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం గౌరవ శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు పర్యటన కార్యక్రమం ఉన్నందున. కావున వార్ల సమావేశ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి గాను మరియు జన సమీకరణ గురించి చర్చించడానికి గాను నియోజకవర్గం నాయకులతో జరిగే సన్నాహక సమావేశంలో పాల్గొంటారు.

ఇట్టి పర్యటన కార్యక్రమాలకు సంబందిత అధికారులు, గ్రామ సర్పంచులు, మండలపార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, గ్రాజూ చైర్మన్లు ,డైరెక్టర్లు, సేవాదళ్,×చీఖజ,చీూఖ×సోషల్ మీడియా , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వీ\రూా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది.







జూన్ 28వ తారీఖు ఆదివారం రోజ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ డాక్టర్ పిడమర్తి రవి

తెలుగు యూనివర్సిటీ లో గజ్జల మల్లికార్జున్ చిరుమర్తి రాజు గుడిపల్లి రవి గుడిపల్లి రవి రమేష్ అక్బర్ అంజి తదితరులు ఉద్యమకారులు



నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు మాజీ మంత్రి వర్యులు శ్రీ కుందూరు జానారెడ్డి గార్ల జన్మదిన శుభ సందర్భంగా దేవరకొండ పట్టణంలోని వయోవృద్ధ స్త్రీల వసతి గృహంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసి మీలాంటి వారి ఆశీస్సులు మా నాయకులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కుందూరు జానారెడ్డి గార్ల పైన ఉండాలని కోరిన చందంపేట మండల మాజీ ఎంపీపీ శ్రీమతి శ్రీ పార్వతీ చందు నాయక్ గారు..




గోళ్ళ రమేష్ సీనియర్ జరలిస్ట్
లీడర్ అన్వేష నేత్రం ఎడిటర్

శ్రీ కుందూరు జానా రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు

ఎన్నో దశాబ్దాల రాజకీయ అనుభవంతో ప్రజాసేవకు అంకితమైన నాయకుడు, ఎన్నో సంవత్సరాలు ఎమ్మెల్యేగా మరియు మంత్రిగా, సీఎల్పీ నేతగా, సేవలందించిన విశిష్ట ప్రజానేత, అనేక మంది రాజకీయ నాయకులకు మార్గదర్శకుడిగా నిలిచిన గురువు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తన అనుభవంతో సలహాలు అందిస్తున్న గౌరవనీయులు శ్రీ జానా రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

ప్రజల పట్ల మీ అంకితభావం, నిబద్ధత, రాజకీయ విలువలు యువతకు ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ, మీరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.

జన్మదిన శుభాకాంక్షలు శ్రీ కుందూరు జానా రెడ్డి గారికి! ??????

గడ్డం సాగర్ రెడ్డి



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# కనీస వేతనాలు కాగితాలు దాటాలి!




తెలంగాణ ప్రభుత్వం సుమారు 11 ఏళ్ల తర్వాత కనీస వేతన సవరణ చేపట్టింది. 2023 లో రాష్ట్ర హైకోర్టుకు వచ్చిన ఓ పిల్ మూలంగా ఈ కదలిక వచ్చింది. 2025 లో వచ్చిన కోర్టు ఆదేశాలకు తల వంచి, కమిటీ పేరిట మరో ఏడాది గడిపి చివరకు ప్రభుత్వం 31 మే రోజున దీనికి సంబంధించిన జి ఒ 6 విడుదల చేసింది. ఈ వేతన పెంపును నైపుణ్య ఆధారంగా కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల వారీగా మూడు విభాగాలుగా విభజించారు. అన్ని విధాల ఉద్యోగులకు నెలకు 4 నుంచి 5 వేల రూపాయల దాకా వేతనం పెంచబడింది. ఈ కామర్స్, డెలివరీ బాయ్స్ లాంటి కొత్తగా పుట్టుకొచ్చిన ఉద్యోగాలను కూడా దీని పరిధిలోకి తెచ్చారు. ఆడ, మగ తేడా లేకుండా అందరికీ సమానంగా వేతనం చెల్లించాలి. సెలవు రోజుల్లో పనిచేసిన వారికి రెట్టింపు జీతం ఇవ్వాలి. వినియోగదారుల ధర సూచి ఆధారంగా కరువు భత్యాన్ని ఏడాదికి రెండు సార్లు సవరించాలి. అన్ని చెల్లింపులు క్యాష్ రూపంలో కాకుండా బ్యాంకు ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేయాలి. కొత్త వేతనాలు జూన్ 1 నుండి అమలులోకి వస్తాయి. సుమారు కోటి 11 లక్షల మందికి ఈ ప్రయోజనం లభిస్తుందని ప్రభుత్వం అంటోంది. ఈ పనివాళ్ల వేతన చెల్లింపులు, సెలవులు, పని వేళల అమలును ప్రభుత్వ కార్మిక శాఖ పర్యవేక్షిస్తుంది. ఉల్లంఘించిన వారికి జరిమానాలు, శిక్షలు వేసే లేబర్ కోర్టులు ఈ శాఖ ఆధీనంలో ఉంటాయి. విద్యలో విప్లవంతోనే వికసిత భారత్ శ్రామికుల నుండి పని తీసుకొనే యాజమాన్యాలు ప్రభుత్వం సవరించిన వేతనాలను చెల్లించాలి. అయితే ఇది ఆచరణలో విఫలమవుతోంది అని చెప్పడానికి చాలా ఉదాహరణలు ఉన్నాయి. నెలవారీ జీతాలపై పనిచేసే ప్రయివేటు కంపెనీ చిరుద్యోగులు, దుకాణ గుమాస్తాలు, నిర్మాణ రంగ కూలీలు, అపార్ట్‌మెంట్లలో పనిచేసే వాచ్‌మెన్‌లు ఇలా సకల ప్రయివేటు జీతగాళ్లు వారి వారి యజమాని నుండి నెల జీతం తీసుకుంటారు. ఏవో కొన్ని పెద్ద కంపెనీలు తప్ప నలుగురైదుగురు పనివాళ్లను పెట్టుకొనే వ్యాపారులు కనీస వేతన చట్టం గురించి పట్టించుకోరు. పట్టణాల్లో అయితే దీని సంగతి తెలియని వ్యాపారులు, ఉద్యోగులు కూడా ఉండవచ్చు. అప్పుడప్పుడు వచ్చే లేబర్ ఆఫీసర్‌కు దండం పెట్టి ఆయన అడిగిన వాటికి తలూపడం తప్ప ఇంకేమీ ఉండదు. నలుగురు పనివాళ్ళు ఉన్నా హాజరు పట్టిక ఉండదు. జీతాలకు రికార్డు ఉండదు. చాలాసార్లు లేబర్ ఆఫీసర్ తనిఖీ ముందే తెలియడంతో ఊర్లో దుకాణదారులందరూ గుమాస్తాలను బయటికి పంపిస్తారు. ఒంటిగానే దుకాణం నడుపుకుంటాను అని యజమాని చెప్పడంతో తనిఖీ సక్సెస్ అవుతుంది. నగరాల్లో ప్రయివేటు ఉద్యోగుల్లో చాలా వరకు అవుట్ సోర్సింగ్ ద్వారా నియామకం పొందినవారే. సెక్యూరిటీగా పని చేసేవారికి యాజమాన్యాలు ఇచ్చే మొత్తంలో కనీసం 10% అవుట్ సోర్సింగ్ కంపెనీ తీసుకుంటుంది. సవరించిన చట్టం ప్రకారం అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు వారి కమిషన్ ను అదనంగా వసూలు చేసి ఉద్యోగికి మాత్రం చట్టప్రకారం చెల్లించాలి. ఆ భారం పని తీసుకొనే యాజమాన్యాలపై పడుతుంది. మేమెందుకు ఎక్కువ ఇవ్వాలి అని వారంటే కమిషన్ రూపంలో కొంత మొత్తాన్ని ఉద్యోగి నష్టపోవలసిందే. చాలా చోట్ల పనివాళ్లు సంతకం చేసిన మొత్తానికి చెల్లించే సొమ్ముకు వ్యత్యాసం ఉంటుంది. రికార్డుల్లో ఎక్కువ చూపించి చేతికి తక్కువ ఇచ్చే సంస్థలు ఎన్నో ఉన్నాయి. ప్రైవేటు విద్య, వైద్య సంస్థల్లో ఉద్యోగులకు ఎక్కువ మొత్తానికి చెక్ ఇచ్చి లేదా ట్రాన్స్‌ఫర్ చేసి, తిరిగి ఉద్యోగి నుంచి కొంత సొమ్మును క్యాష్ రూపంలో వెనక్కి తీసుకుంటారు. దాంతో యాజమాన్యాలకు బ్లాక్ మనీ దక్కడంతో పాటు ఇన్‌కమ్ టాక్స్ తగ్గుతుంది. ఎవరి అవసరాలు వారివి అన్నట్లు డాక్టర్లు, ప్రొఫెసర్లు సైతం సహకరిస్తుంటారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన గ్రామీణ బ్యాంకుల్లో టెంపరరీ పార్ట్ టైం స్వీపర్ల పేరిట అటెండర్లు ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్నారు. చట్టాన్ని తప్పించి బ్యాంకులు బహిరంగ శ్రమదోపిడిని కొనసాగిస్తున్నాయి. ఒకే వ్యక్తి క్రమం తప్పకుండా పని చేసినట్లు రికార్డుల్లో ఉంటే వారిని పర్మనెంట్ చేయాలని చట్టం చెబుతోంది. అందులో ఇరక్కుండా ఈ బ్యాంకులు ఒకే మనిషితో పని తీసుకుంటూ నెలకో కొత్త పేరుతో జీతాలు చెల్లించేవి. ఆ విధానాన్ని సంఘాలు నిలదీయడంతో మొత్తం టెంపరరీ ఉద్యోగ వ్యవస్థను అవుట్ సోర్సింగ్‌కు అప్పగించారు. ఇప్పుడు ఆ బడుగు జీవులు బ్యాంకుల్లో ఎప్పటిలా పని చేసినా రికార్డు ప్రకారం వారు ఓ అవుట్ సోర్సింగ్ కంపెనీ నియామకులే. బ్యాంకులు ఆ ఏజెన్సీకి లెక్క ప్రకారం ఓ మొత్తాన్ని అప్పగిస్తే తన కమిషన్ తీసుకొని ఈ ఉద్యోగులకు అది చెల్లిస్తోంది. ఔట్ సోర్స్ ఉద్యోగులుగా మారడంతో ఇంతకాలం ఉన్న ఉద్యోగ భద్రతను కూడా వారు కోల్పోయారు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు. చట్టాలను సవరించినా ప్రయోజనం అంతంతే ఉంటోంది. వేతనాలు సవరించి ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటే ఉద్యోగుల బతుకుల్లో మార్పు ఉండదు. ఇందుకు కొన్ని మార్పులు చేపడితే కొంత ఫలితం ఉంటుంది. ఎవరి దగ్గర ఎంత మంది పని చేస్తున్నారు అనే లెక్కలను అన్ని సంస్థలు నెలవారీగా కార్మిక శాఖకు తెలుపుతూ వేతన మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించాలి. అలా చేరిన సొమ్మును కార్మిక శాఖ ఆయా ఉద్యోగుల ఖాతాల్లోకి జమ చేయాలి. ఇదంతా ప్రతి నెల మొదటి వారంలో జరిగిపోవాలి. పనివారి లెక్క తేల్చేందుకు లేబర్ ఆఫీసర్ల స్పెషల్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయాలి. సవరించిన వేతనాలకు, శ్రమజీవికి దక్కే సొమ్ముకు చాలా గ్యాప్ ఉంది. దాన్ని తగ్గించడానికి ప్రభుత్వాలు గట్టి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతో ఉంది.

## సింగరేణికి మరో ఆరు గనులు!



**హైదరాబాద్,**

సింగరేణి సంస్థ ప్రారంభించిన కొత్త గనులు ఉత్పత్తిలో దూసుకుపోతున్నాయి. 2024 –25 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ప్రారంభించిన నాలుగు గనుల నుంచి సంస్థ 22 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. దీంట్లో ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ నుంచి 10 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగా..అలాగే కొత్తగూడెంలోని వీకే ఓసీ నుంచి 6.5 మిలియన్ టన్నులు, ఇల్లందులోని జేకే ఓసీ నుంచి 3.5 మిలియన్ టన్నులు, మంచిర్యాల జిల్లాలోని గోలేటీ ఓపెన్‌కాస్ట్ నుంచి 3 మిలియన్ టన్నుల చొప్పున బొగ్గును ఉత్పత్తిచేసింది. ఉత్పత్తిని పెంచుకోవడం కోసం కొత్తగా ఆరు బ్లాక్‌లను కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. వీటిలో చెన్నూరు సౌత్‌బ్లాక్, చింతగూడెం, వెంకటాపూర్, కోయగూడెం సహా మరో రెండు కోల్‌బ్లాక్‌లు ఉన్నాయి. ఈ ఆరు బ్లాక్‌లతో మరో 500 మిలియన్ టన్నుల బొగ్గును అధికంగా ఉత్పత్తి చేయవచ్చని సంస్థ అంచనావేసింది. ప్రస్తుతం రోజుకు 70 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తుండగా, ఈ ఆరు బ్లాక్‌లతో 100 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని సంస్థ సీఎండీ ఎన్ బలరాం ధీమాను వ్యక్తంచేశారు.

## చెన్నై షాపింగ్ మాల్‌లో ధమాకా ఆఫర్లు

**హైదరాబాద్,**

: ప్రముఖ దుస్తుల విక్రయ సంస్థ చెన్నై షాపింగ్ మాల్.. దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకొని ట్రిపుల్ ధమాకా ఆఫర్లను ప్రకటించింది. జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో రూ.1,051 నుంచి రూ.2,625 లోపు ధర కలిగిన రెడీమేడ్ వస్త్రాల కొనుగోలుపై 6.25 శాతం తగ్గింపును ఇస్తున్నది. దీంతోపాటు ట్రిపుల్ ధమాకాలో భాగంగా స్పాట్‌గిఫ్ట్స్, కాంబో ఆఫర్లు, డిస్కౌంట్ కూడా అందిస్తున్నది. ఈ పండుగ వేళ మహిళలు, పురుషులతోపాటు అన్ని వయస్సు కలిగిన వారికి లక్షల డిజైన్ల వస్త్రాలను తగ్గింపు ధరతో విక్రయిస్తున్నట్టు ఒక ప్రకటనలో వెల్లడించింది.

# తీసుకున్నది 8,100 కోట్లు.. ఇచ్చేది 2,400 కోట్లే..

## కాంగ్రెస్ నేత కంపెనీకి 5,700 కోట్ల రుణ మాఫీ!

**హైదరాబాద్,**

గాయత్రి ప్రాజెక్ట్స్ బెయిలౌట్‌తో బీజేపీ–కాంగ్రెస్ బంధం మరోసారి బట్టబయలైంది. అధికారం ఎవరిదైనా అంతిమంగా మనదే రాజ్యం అన్నట్టు ఈ సంప్రదాయ రాజకీయ ప్రత్యర్థుల మధ్య లోపాయికారి ఒప్పందాలు నడుస్తున్నాయి. ఓ కాంగ్రెస్ సీనియర్ నేత ప్రమోట్ చేస్తున్న గాయత్రి ప్రాజెక్ట్స్.. బ్యాంకులకు రూ.8,100 కోట్లు బకాయిపడి చేతులెత్తేసింది. ఈ లోన్లను వసూలు చేసుకునేందుకు నానా తంటాలు పడిన బ్యాంకర్లు.. చేసేదేమీ లేక న్యాయ పోరాటానికీ దిగారు. ఏండ్లు గడిచాక మేము ఇంతే ఇవ్వగలమని యాజమాన్యం చెప్పడం.. అదే మహాభాగ్యం అన్నట్టు బ్యాంకులు అంగీకరించడం.. చకచకా జరిగిపోయాయి. చివరకు చూస్తే బ్యాంకులకు వాటిల్లిన నష్టం రూ.5,700 కోట్లు. సామాన్యులు పైసా ఎగ్గొట్టినా ఊరుకోని బ్యాంకర్లు.. చిన్న–సన్నకారు రైతులకు రూపాయి రుణాన్ని కూడా మాఫీ చేయని అదే బ్యాంకర్లు.. కార్పొరేట్లకు మాత్రం వేల కోట్ల రుణాలను వదిలేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ పెద్దలు చేష్టలుడిగే చూస్తున్నారు.

### ఇదీ సంగతి..

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణ బకాయిల సెటిల్మెంట్‌కు గత వారం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) హైదరాబాద్ ధర్మాసనం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థలైన కెనరా, బీవోబీ, పీఎన్‌బీ తదితర బ్యాంకుల నుంచి గాయత్రి ప్రాజెక్ట్స్ రూ.8,100 కోట్ల లోన్లు తీసుకుని ఎగవేసింది. కెనరా బ్యాంక్ రుణం వాటానే 24 శాతానికి సమానం. తర్వాత బీవోబీ (18%), పీఎన్‌బీ, ఐడీబీఐ బ్యాంక్ (11% చొప్పున)లున్నాయి. కాగా, రూ.2,400 కోట్ల వన్–టైం సెటిల్మెంట్ ప్లాన్‌తో ప్రమోటర్లు ముందుకు రాగా, దీనికి 97 శాతం బ్యాంకర్లు అంగీకరించారు. దీంతో చెల్లింపులకు ఎన్‌సీఎల్‌టీ 90 రోజుల గడువిస్తూ కేసును సెటిల్ చేసేసింది. రికవరీ రేటు 30 శాతమే.

### అమ్ముడుపోని ఆస్తులు

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణాలు తీసుకున్నప్పుడు బ్యాంకుల వద్ద తనఖా పెట్టిన ఆస్తుల్ని కొనేవారే కరువయ్యారు. 2022 నవంబర్ నుంచి 2023 డిసెంబర్ వరకు బయ్యర్ కోసం బ్యాంకులు అన్వేషించినా ఫలితం శూన్యం. 2024 జనవరిలో తనఖా పెట్టిన ఆస్తుల విక్రయానికి బ్యాంకులు సిద్ధమవగా, రూ.474 కోట్లతో ప్రభుత్వ రంగ నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ముందుకొచ్చింది. అయితే ఈ ఆఫర్‌ను బ్యాంకులు తిరస్కరించాయి. చివరకు బ్యాంకులు, గాయత్రి ప్రాజెక్ట్స్ ప్రమోటర్ల మధ్య సంప్రదింపులు సఫలం అవగా, రుణ చెల్లింపుల్లో భాగంగా తనఖా పెట్టిన దాదాపు 13 ఆస్తుల్లో ఏడింటిని అమ్మేందుకు గాయత్రి ప్రాజెక్ట్స్‌కు బ్యాంకులు అప్పగిస్తున్నాయి. ఇక రీ–పేమెంట్ ప్లాన్ కింద ప్రమోటర్ల నుంచి బ్యాంకులకు రూ.750 కోట్లు రానున్నాయి. మరో రూ.450 కోట్లు కంపెనీకున్న ఆర్బిట్రేషన్ క్లెయిముల బకాయిల ద్వారా రానుండగా, బ్యాంకుల వద్ద ఇప్పటికే రూ.160 కోట్లను డిపాజిట్, గ్యారంటీ కమీషన్లుగా గాయత్రి ప్రాజెక్ట్స్ పెట్టింది. ఆస్తుల అమ్మకం, మదుపరుల నుంచి నిధుల సమీకరణల ద్వారా మిగతా నగదు చెల్లింపులు (రూ.1,040 కోట్లు) జరుగనున్నాయి.

### మోదీ సర్కారు హయాంలో..

2015లోనే గాయత్రి ప్రాజెక్ట్స్‌ను ఆర్థిక, న్యాయపరమైన ఇబ్బందులు చుట్టుముట్టినట్టు చెప్తున్నారు. అయినప్పటికీ అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న ఆ సంస్థకు మోదీ సర్కారు పెద్ద ఎత్తున వివిధ రంగాల్లో ప్రాజెక్టులను కట్టబెట్టడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ అవినీతిపై గట్టిగా ఆరోపణలు చేసే బీజేపీ అగ్ర నేతలు.. తమకు అనుకూలంగా ఉంటే పార్టీలకతీతంగా మైత్రిని కొనసాగిస్తామని చెప్పకనే చెప్పారు. అయితే కేంద్రం తీసుకున్న అడ్డగోలు నిర్ణయాలు.. పలు కీలక ప్రాజెక్టులకు అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితుల్ని తెచ్చిపెట్టాయి. ఇందుకు ఉదాహరణగా హైదరాబాద్‌లోని ఉప్పల్–నారపల్లి ఫ్లైఓవర్‌నే చెప్పుకోవచ్చు. జాతీయ రహదారి 163పై చేపట్టిన ఈ నిర్మాణం బాధ్యతల్ని 2018లో రూ.425 కోట్లకు గాయత్రి గెల్చుకున్నది. కానీ మధ్యలోనే ఆగిపోయింది. దీనిపై సర్వత్రా విమర్శలు వస్తున్నా.. కాంట్రాక్టర్‌ను మార్చాలని డిమాండ్లున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. పైగా ఈ ఏడాది మే నెలలో ఫ్లైఓవర్‌ను 10 నెలల్లో పూర్తి చేస్తామంటూ పరోక్షంగా గాయత్రీకి సంబంధిత కేంద్ర మంత్రి మద్దతివ్వడం విశేషం. ఇలా దివాలా తీసిన సంస్థకు ఎన్‌హెచ్ఏఐ నుంచి అనేక ప్రాజెక్టులు వచ్చాయి. అంతేగాక ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో పలు నీటిపారుదల ప్రాజెక్ట్‌లనూ మోదీ సర్కారు అందించింది. కేవలం ఆరేండ్లలోనే రూ.20వేల కోట్లకుపైగా ప్రాజెక్టులను సొంతంగా, ఆయా సంస్థలతో కలిసి గాయత్రీ ప్రాజెక్ట్స్ సంస్థ పొందింది.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

### విజయవాడలో పిఎంతో సిఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభం

అమరావతి బ్యూరో : దేశ వ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ 4జి నెట్‌వర్కు అధికారికంగా శనివారం నుంచి ప్రారంభం కానుంది. తద్వారా బిఎస్ఎన్ఎల్ సేవల్లో అంతరాయాలు తొలగనున్నాయి. దేశ వ్యాప్తంగా 4జి నెట్‌వర్కు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనుండగా, రాష్ట్రంలో ఈ సేవలను సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు కె రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి విజయవాడలో ప్రారంభించనున్నారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర అధికారులు విజయవాడలో ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడలోని ఎ కన్వెన్షన్ హాలులో శనివారం ఉదయం 9:30 గంటలకు ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్సు ద్వారా నిర్వహించే ప్రారంభోత్సవ సభలో సిఎం చంద్రబాబు పాల్గొంటారని టెలికాం రాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజర్ ఎం శేషాచలం తెలిపారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 4జి నెట్‌వర్కు సేవలను రూపొందించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 92,600 సరికొత్త స్థలాల్లో రూ.37,000 కోట్ల వ్యయంతో టవర్లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు 4జి సేవలను విస్తరించనున్నట్టు తెలిపారు. 100 గ్రామాల్లోని సేవలను ప్రధాన మంత్రి ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించనున్నారని వివరించారు. రాష్ట్రంలో 5,985 ప్రాంతాల్లో టవర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో 1,232 టవర్స్ ఏర్పాటు చేశారని వివరించారు. 2,641 మారుమూల గ్రామాలకు కూడా 4జి సేవలను విస్తరించినట్టు ఆయన తెలిపారు.



# ఎన్‌పీఎస్ సంచయ్‌పై రైతులకు అవగాహన



నల్లగొండ, జూన్ 20 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :

అసంఘటిత రంగ కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ కళాకారులు, నానో సంస్థల కార్మికులకు వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కల్పించేందుకు పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్‌ఆర్‌డీఏ) ప్రవేశపెట్టిన ఎన్‌పీఎస్ సంచయ్ పథకంపై నల్గొండలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్‌ఎల్‌బీసీ), నల్గొండ లీడ్ బ్యాంక్ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నల్గొండలోని శాలిని రెసిడెన్సీ అండ్ బ్యాంక్వెట్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పీఎఫ్‌ఆర్‌డీఏ అధికారులు పథక విశేషాలను వివరించారు. రైతులు, ఎఫ్‌పీఓ సభ్యులు, అనుబంధ రంగ కార్మికులు, చిన్న వ్యాపారవేత్తలు ఈ పథకంలో చేరి భవిష్యత్‌కు ఆర్థిక భద్రతను పొందాలని సూచించారు. అర్హతలు, చందా చెల్లింపు విధానం, నమోదు ప్రక్రియ తదితర అంశాలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చి సందేహాలను నివృత్తి చేశారు. బ్యాంకుల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పథకంలో నమోదు చేయించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పెన్షన్ చేర్పు, ఆర్థిక సమగ్రతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ డీజీఎం (బి అండ్ ఓ) ప్రియబ్రత మిశ్రా, పీఎఫ్‌ఆర్‌డీఏ అధికారులు టి. వంశీ, సచిన్ రాఠీ, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్, నాబార్డ్ డీడీఎం వినయ్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సతీష్ కుమార్, ఎస్‌బీఐ--ఎస్‌ఎల్‌బీసీ ఏజీఎంలు జి.ఆర్. శ్రీహరి, వి. గోపాల కృష్ణమూర్తి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్ కృష్ణ శర్మ పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు



హుజూర్ నగర్ ప్రతినిధి:- జూన్ 20 అన్వేషనేత్రం

రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శనివారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నారపరాజు శ్రీనివాసరావు, రమణారెడ్డి, జక్కుల వీరయ్య, కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ, లతీఫ్, మీసాల అంజయ్య, షమీనా, రామలక్ష్మారెడ్డి, నరేష్, మహేష్, ఏజీపి సురేష్ కుమార్, నాగరాజు నాయక్, పిడమర్తి చంద్రయ్య, ఆసోజు రామారావు పాల్గొన్నారు.

# నల్లగొండలో మర్యాదపూర్వక భేటీ -- రైతుల సంక్షేమంపై చర్చ

నల్లగొండ, జూన్ 20 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సీమటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ ఈరోజు నల్లగొండలోని మంత్రి క్యాంప్ కార్యాలయం (ఇందిరా భవన్)లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పత్యా నాయక్ మంత్రికి పుష్పగుచ్ఛం (బొకే) అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా, వేగంగా పూర్తయ్యేలా సమర్థవంతమైన చర్యలు తీసుకున్నందుకు మంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఊతమిచ్చాయని ఆయన పేర్కొన్నారు.





ఈ సమావేశంలో నల్లగొండ పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, తిప్పర్తి పిఏసిఎస్ చైర్మన్ పాశం సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా సహకార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని, రైతులకు అన్ని విధాలుగా సహకారం అందాలని ఈ సందర్భంగా అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అంతేకాక, జిల్లాలో వ్యవసాయ అభివృద్ధి, ధాన్యం కొనుగోలు వ్యవస్థ మరింత పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగాలని అందరూ ఆకాంక్షించారు.

# ఘనంగా రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలు

సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 20 (అన్వేషనేత్రం):

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(రెడ్ హౌస్) లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్.ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చకిలం రాజేశ్వరరావు, అంజాద్ అలీ, కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆర్మీలో పైలట్ గా సేవలందించి తర్వాత రాష్ట్రపతి భవన్ లో రక్షణ అధికారిగా పనిచేసి, రాజీవ్ గాంధీ సలహా మేరకు కోదాడ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా రాజకీయాలలో ప్రవేశం చేశారని అన్నారు. అప్పటి నుండి ఆయన ప్రతి ఎన్నికల్లో గెలుపొందుతున్నారని, టి పి సి సి అధ్యక్షునిగా పనిచేశారని నేడు రాష్ట్రంలో క్యాబినెట్ మినిస్టర్ గా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నారని, వేల కోట్ల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు చేపట్టి జిల్లా ను సస్యశ్యామలం చేశారని వారు అన్నారు. సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘ కాలం పాటు మంత్రిగా పనిచేశారని, 16 శాఖల్లో ఆయన మంత్రిగా పనిచేశారని, ఆయన కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘమైన సేవలు అందించారని నేడు ఆయన కుమారులు ఒకరు ఎంపీగా ఒకరు ఎమ్మెల్యేగా పార్టీకి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మహ్మద్ అంజాద్





అలీ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భైరు వెంకన్న గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, 33వ వార్డు స్థానిక కౌన్సిలర్ నాగుల వాసు, మున్సిపల్ కౌన్సిలర్లు సయ్యద్ తన్వీర్ హుస్సేన్, చిలుముల సునీల్ రెడ్డి, వల్దాసు లక్ష్మీ శ్రీనివాస్(రెబల్), కుంభం రాజేందర్,గుణగంటి హేమ సతీష్, పిల్లల భవాని రమేష్ నాయుడు, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అక్కినేపల్లి జానయ్య, గడ్డం వెంకన్న, సాజిద్ ఖాన్, చెంచల నిఖిల్,నరేందర్ నాయుడు, మన్సూర్(ఆర్ట్), ఇజ్రార్ అహ్మద్, నీడ్స్ సాజిద్, గుణగంటి సైదులు, సతీష్, నిరన్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలానికి నల్లగొండ కార్పొరేషన్ సన్నద్ధం

24 గంటల ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు

రెండు ప్రాంతాలుగా విభజించి ప్రత్యేక సహాయక బృందాలు

నల్లగొండ, జూన్ 20 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):

వర్షాకాలంలో ఎదురయ్యే అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ విస్తృత ఏర్పాట్లు చేసింది. భారీ వర్షాలు, నీటి నిల్వలు, మురుగునీటి కాలువలు పొంగిపొర్లడం, చెట్లు కూలిపోవడం, రహదారులు దెబ్బతినడం, తాగునీటి సరఫరాలో అంతరాయాలు వంటి సమస్యలపై వెంటనే స్పందించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. మేయర్ ఆదేశాలు, మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర పర్యవేక్షణలో నగరాన్ని టౌన్-1, టౌన్-2 ప్రాంతాలుగా విభజించి ప్రత్యేక సహాయక బృందాలను ఏర్పాటు చేశారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించి వెంటనే పరిష్కరించేందుకు 24 గంటల ఫిర్యాదుల కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

150 మందితో ప్రత్యేక బృందాలు

వార్డు అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, తాగునీటి విభాగం సిబ్బంది, విద్యుత్ కార్మికులు, హరితహారం బృందాలు, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, రెవెన్యూ, పారిశుద్ధ్య విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది కలిపి 150 మందికి పైగా ఈ బృందాల్లో పనిచేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు వీరు 24 గంటలూ అందుబాటులో ఉంటారు.

మురుగుకాలువల పూడికతీత పనులు

వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా ప్రధాన మురుగుకాలువలు, వర్షపు నీటి కాలువలు, కల్వర్టులు, లోతట్టు ప్రాంతాల్లో పూడికతీత పనులను వేగవంతం చేసినట్లు కమిషనర్ తెలిపారు. నీటి నిల్వలు లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

వ్యాధుల నివారణకు చర్యలు

డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నగరంలోని అన్ని డివిజన్లలో ప్రతిరోజూ పొగమందు పిచికారీ, దోమల లార్వా నివారణ చర్యలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల సమయంలో అత్యవసరం అయితేనే బయటకు రావాలని కమిషనర్ సూచించారు. ఇంటి చెత్తను కాలువలు, మురుగునీటి మార్గాలు, రహదారులపై వేయకుండా మున్సిపల్ పారిశుద్ధ్య వాహనాలకు మాత్రమే అందించాలని కోరారు. కాలువల్లో చెత్త వేయడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి వరద పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.

సమస్యలు ఉంటే సమాచారం ఇవ్వండి

చెట్లు కూలిపోవడం, కాలువలు మూసుకుపోవడం, నీటి నిల్వలు ఏర్పడడం, తాగునీటి సరఫరాలో అంతరాయాలు, వీధి దీపాలు పనిచేయకపోవడం, రహదారులు దెబ్బతినడం, ప్రమాదకర భవనాలు లేదా గోడలు కూలే పరిస్థితులు కనిపిస్తే వెంటనే మున్సిపల్ కార్పొరేషన్ 24 గంటల ఫిర్యాదుల కేంద్రం 08682-220100కు సమాచారం అందించాలని కమిషనర్ బి. శరత్ చంద్ర ప్రజలను కోరారు.

"ప్రజల భద్రతే మా తొలి ప్రాధాన్యం. అత్యవసర పరిస్థితుల్లో ప్రతి నిమిషం కీలకం. ప్రజలు అప్రమత్తంగా ఉండి మున్సిపల్ కార్పొరేషన్‌కు సహకరించాలి" అని కమిషనర్ పేర్కొన్నారు.



# ఎరువుల కొరతకు తావులేదు -- రైతులకు అందుబాటులోనే యూరియాఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ, జూన్ 20 ( అన్వేషనేత్రం ప్రతినిధి )

వానాకాలం సాగు సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఎరువులను సమృద్ధిగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఆయన భరోసా ఇచ్చారు.

శనివారం నల్గొండలోని తన క్యాంప్ కార్యాలయం ఇందిరా భవన్‌లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌తో కలిసి మంత్రి "ఫర్టిలైజర్ బుకింగ్ యాప్"ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులకు ఎరువుల పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సులభతరంగా మార్చేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు.

ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా ఎరువుల నిల్వలు, అందుబాటు, సరఫరా కేంద్రాల వివరాలు, ప్రస్తుత పరిస్థితి వంటి సమగ్ర సమాచారాన్ని రైతులు తెలుసుకోవచ్చన్నారు. ముఖ్యంగా





యూరియా అవసరమైన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, పంట వివరాలను నమోదు చేసి యాప్ ద్వారా ముందుగానే బుక్ చేసుకోవచ్చని వివరించారు. నమోదు చేసిన రైతుల పేర్లపై నేరుగా యూరియా సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.

ఎకరాకు రెండు బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఒక ఎకరం వరకు సాగు చేసే రైతులకు ఒకేసారి, ఐదు ఎకరాల వరకు మరియు అంతకంటే ఎక్కువ భూమి కలిగిన రైతులకు విడతల వారీగా యూరియాను అందజేస్తామని చెప్పారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు యాప్ ద్వారా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందన్నారు.

జిల్లాలోని అన్ని మండలాల్లో సహకార సంఘాలు, డీసీఎంఎస్ కేంద్రాలు సహా 650కి పైగా విక్రయ కేంద్రాల్లో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, ప్రతి అర్హ రైతుకు ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు.

అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో జిల్లాలో ఎక్కడా విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. పట్టణాలు, గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగాలని, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను వెంటనే మరమ్మతు చేయాలని సూచించారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమైన ప్రాంతాల్లో ప్రభుత్వం ద్వారా వెంటనే ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రైతులు, ప్రజలు లోవోల్టేజ్ సమస్యలు ఎదుర్కోకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

మున్సిపల్ అధికారులతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన మంత్రి, నగరాభివృద్ధికి సంబంధించిన అంశాలపై పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఈనెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక టీ-షర్టులను మంత్రి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి వి. వినోద్ కుమార్, స్థానిక సంస్థల ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం"లో పాల్గొని మొక్కలు నాటిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

నల్లగొండ, జూన్ 20 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :

దేవరకొండ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన "వన మహోత్సవం" కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, చెట్లు మానవ జీవితానికి అత్యంత అవసరమని, అవి ప్రాణవాయువును అందించడమే కాకుండా పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలను తగ్గించేందుకు విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం అవసరమని ఆయన తెలిపారు.

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా అవి పెద్ద చెట్లుగా ఎదిగే వరకు పరిరక్షించడం కూడా అంతే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం హరిత తెలంగాణ లక్ష్యంతో చేపడుతున్న పచ్చదనం పెంపు కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని ఆయన కోరారు. గ్రామాలు, పట్టణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు మరియు ప్రజా ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటి పచ్చని తెలంగాణ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రకృతిని కాపాడడం ద్వారా భావితరాలకు మెరుగైన భవిష్యత్తును అందించగలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ అధికారులు, మున్సిపల్ చైర్‌పర్సన్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అందరూ కలిసి మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.

# యాదగిరిగుట్ట, ఆలేరు పట్టణాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తదితర ప్రజాప్రతినిధులు.

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం, ఆలేరు పట్టణంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి సీతక్క గారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు, భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, నకిరేకల్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారు, తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీ మందుల సామేల్ గారు, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి బండ్రు శోభారాణి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని







దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ప్రజాప్రతినిధులకు ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు. దర్శనం అనంతరం ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం, తీర్థప్రసాదం అందజేసి వేదాశీర్వచనం చేశారు. తదుపరి యాదగిరిగుట్టలో లబ్ధిదారురాలు శ్రీమతి వడిగల లావణ్య గారి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని



నాయకులు పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనంతరం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాల తరగతి గదులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి మహిళా సంఘాలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. తదనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# రామన్నపేటలో ఆధాని సిమెంట్ ఫ్యాక్టరీ ప్రతిపాదన రద్దు

ప్రజా అభీష్టం మేరకు అఖిలపక్ష సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్న, కలెక్టర్ మరియు ఎంపీ, ఎమ్మెల్యేలులియాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలో ఆధాని కంపెనీ ప్రతిపాదించిన సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణంపై స్థానిక ప్రజలు గత కొంతకాలంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, నేడు భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో కీలక సమావేశం జరిగింది. ప్రజల అభిప్రాయానికే జై కొట్టిన స్థానిక ఎమ్మెల్యే? వారి అభిష్టానికే ప్రాధాన్యత ఇస్తూ కొండను డికోట్టిన వీరన్నకలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రజల అభిప్రాయాలు, రైతుల ఆందోళనలు, పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాలపై ప్రభావం, వ్యవసాయ రంగానికి కలిగే నష్టం వంటి అంశాలపై విస్తృతంగా










చర్చించారు. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, స్థానికుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని సిమెంట్ ఫ్యాక్టరీ ప్రతిపాదనను పూర్తిగా రద్దు చేయాలని ఎంపి ఎమ్మెల్యే లు గట్టిగా పట్టుబట్టడంతో సిమెంట్ కంపెనీ రద్దు చేస్తూ నిర్ణయం వెల్లడించిన కలెక్టర్ గారు. ఈ నిర్ణయంతో రామన్నపేట మండల ప్రజల్లో ఆనంద వాతావరణం నెలకొంది. ప్రజల పక్షానే ప్రభుత్వం: నాయకులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అభివృద్ధి పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ బలవంతంగా అమలు చేయదని స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలకే ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. స్థానిక ప్రజల జీవనోపాధి, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణకు ఎలాంటి హాని కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయమే అత్యంత ముఖ్యమని, ప్రజల సంక్షేమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం గారు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు, తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీ మందుల సామేలు గారు, జిల్లా కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు ు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

### ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జాన్ పాడు దర్గాలో ప్రత్యేక పూజలు

**పాలకీడు :- జూన్ 20 అన్వేషనేత్రం**

రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను జాన్ పహాడ్ దర్గాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైభవంగా జరుపుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని,రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరుతూ ఆదివాసీల చైర్మన్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మండలంలోని సర్పంచ్ లు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి దర్గాలో ప్రత్యేకంగా పూజలు చేశారు. అంతకుముందు జాన్ పాడు సైదన్న సమక్షంలో జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తాజాగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి మాలోతు మోతిలాల్ నాయక్ స్వంత ఖర్చులతో రూపొందించి తాజాగా విడుదల చేసిన దద్దరిల్లిన మంత్రి ఉత్తమ్ అనే వీడియో, ఆడియో సాంగ్ కు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లయబద్ధంగా స్టెప్పులు వేసి అలరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ



నరసింహారావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నీమా నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు కవిత కిరణ్, సురేష్, లక్ష్మీ సైదా, సునీత లక్ష్మణ్, మంగమ్మ సోమ్లా నాయక్, అందే సుధారాణి రాజు, యాతం శ్రీను, కొత్తపల్లి సుశీల ఏసు, వరలక్ష్మి రామానుజ రెడ్డి, కాంగ్రెస్ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుడిగ సైదులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు సందీప్, నాయకులు పిడమర్తి ప్రేమ్ కుమార్, శ్రీకాంత్, శోభన్, రాము తదితరులు పాల్గొన్నారు.

# నీట్ (యూజీ)-2026 రీ-ఎగ్జామినేషన్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## పరీక్షా కేంద్రాల పరిసరాల్లో బిఎన్ఎస్ఎస్ సెక్షన్-163 అమలు

**నల్లగొండ, జూన్ 20 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 రీ-ఎగ్జామినేషన్‌ను ప్రశాంతంగా, పారదర్శకంగా, సురక్షితంగా నిర్వహించేందుకు నల్గొండ జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అడిషనల్ ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులు, సిబ్బందితో సమావేశమైన అడిషనల్ ఎస్పీ, పరీక్షల నిర్వహణ సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలపై దిశానిర్దేశం చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) మార్గదర్శకాల ప్రకారం ఎటువంటి అవకతవకలు, భద్రతా లోపాలు చోటుచేసుకోకుండా ప్రతి అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. నల్గొండ జిల్లాలో మొత్తం 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రం వద్ద తగిన సంఖ్యలో పోలీసు అధికారులు, సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించనున్నట్లు తెలిపారు. కేంద్రాల్లోకి అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల తనిఖీలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా నిర్వహించాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయేందుకు అన్ని కేంద్రాల వద్ద గస్తీ, నిఘా, భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణను సజావుగా కొనసాగించేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పరీక్షా కేంద్రాల పరిసర



ప్రాంతాల్లో బిఎన్ఎస్ఎస్ సెక్షన్-163 అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాల సమీపంలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం, అనవసరంగా సంచరించడం, ఆందోళనలు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించడం నిషేధించబడిందని పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని సూచించారు. మధ్యాహ్నం 1:30 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడరని స్పష్టం చేశారు. అభ్యర్థులు తప్ప ఇతరులను కేంద్రాల లోపలికి అనుమతించబోమని తెలిపారు. పరీక్షా రోజున నల్గొండ జిల్లా కేంద్రంలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు మూసివేయబడతాయని తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. అభ్యర్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా రవాణా శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు, గస్తీ, నిఘా చర్యలు అమలు చేస్తున్నామని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలుగా సహకరిస్తుందని అడిషనల్ ఎస్పీ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, నార్కట్‌పల్లి సీఐ సురేష్, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 10 కోట్ల బీటీ రోడ్డును ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

**చింతలపాలెం :- జూన్ 20 అన్వేషనేత్రం**

మేళ్లచెరువు నుంచి చింత్రియాల వరకు సుమారు 10 కిలోమీటర్ల మేర రూ. 10 కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం చింతలపాలెం మండల కేంద్రంలో నూతనంగా అభివృద్ధి చేసిన ఆర్అండ్‌బీ రోడ్డును ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తన



జీవితం ప్రజాసేవకే అంకితమని, చింతలపాలెం అభివృద్ధిలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. మరో మూడు నెలల్లో నూతన ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్ భవనాలను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి చిత్రంతో ప్రత్యేకంగా తయారు చేసిన భారీ కేక్ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, మండల పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, చౌక్లా, లకావత్ సైదులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, ఆహార భద్రత, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.. మీరు ఇంక మరి ఎన్నో ఆనందకరమైన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలి అని మనసారా కోరుకుంటున్నాను..????.
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్




ఈ రొజు ఖైరతాబాదు నియోజగవర్గం హిమయతనగర్ ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో నియోజగవర్గం దేవాలయాలకు అదనపు నిధులు చిక్కులను దేవాలయాల కమిటీలకు అందజేసేకార్యకమంలో శ్రీ దానం నాగేందర్ గారు ఎమ్మెల్యే, మజి మంత్రి, పాల్గొన్నారు మరియు ఎమ్మెల్యే గారు ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమంపై కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఎమ్మెల్యే గారు మాట్లడుతూ ూ×= ద్వారా కేంద్ర ప్రభుత్వం తమ వ్యతిరేక ఓట్లను తొలగిస్తుందని ఎమ్మెల్యే ఆరోపించారు ఈ సందర్భం కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. నిజమైన ఓటర్ల నమోదుతో పాటు బోగస్ ఓట్ల తొలగింపుతో కార్యకర్తలు చురుగ్గా పని చేయాలని దానం సూచించారు. ఎన్నికల కమిషన్ ఫెయిర్ గా ఎన్నికలు నిర్వహించి ఉంటే ఇటీవల పలు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల ఫలితాలు వేరుగా ఉండేవని ఆయన అన్నారు. ఆ ఎన్నికల్లో ఓట్ చోరీ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని... తెలంగాణలో ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని దానం సూచించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్ గారు సోమాజిగూడ డివిజన్ అధ్యక్షుడు నారికేల్ల నరేష్ గారు మరియు బాలస్వామి విజయ రావు గారు మధుగారు సత్యనారాయణ గారు రాములు గారు తదితరులు పాల్గొన్నారు.

# భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

## రాష్ట్రంలో దశల వారీగా భూముల రీ-సర్వే వచ్చేనెల నుంచి తొలిదశలో 2240 గ్రామాల్లో ప్రారంభం




భూ సమస్యలు, భూవివాదాలు లేని తెలంగాణను నిర్మించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో భూ సర్వే నిర్వహించాలని కీలక నిర్ణయం తీసుకుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని వచ్చే నెల నుంచి దశల వారీగా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలుండగా తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల నుంచి 70 గ్రామాల చొప్పున మొత్తం 2240 గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని.. అది అతని జీవనాధారమని ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈ రీ-సర్వే కార్యక్రమం చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.రాష్ట్రంలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారంగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, ఉపసంఖ్యలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దులు మారడం వల్ల అనేక ప్రాంతాల్లో భూముల అసలు హద్దులపై స్పష్టత లేకుండా పోయిందన్నారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం సమగ్ర రీ-సర్వే చేపడుతోందని తెలిపారు.భూ వివాదాల పరిష్కారంలో భాగంగా రాష్ట్రంలో నిజాం కాలం నుంచి నక్షాలు లేని 378 గ్రామాలను గుర్తించామని, వాటిలో ఇప్పటికే 5 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి భూదార్ నంబర్లు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన 373 గ్రామాల్లో కూడా రోవర్స్ వంటి ఆధునిక సాంకేతికతతో సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు.గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు పూర్తిగా స్వస్తి చెబుతున్నామని మంత్రి తెలిపారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో భూముల సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే 411 రోవర్స్ కొనుగోలు చేయగా, త్వరలో మరో 400 రోవర్స్ కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు.

### ప్రతి సర్వే నంబర్‌కు భూదార్:

భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి ఖచ్చితమైన హద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి గారు తెలిపారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూదార్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం అవి 2 కోట్ల 29 లక్షలకు పెరిగాయని రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందన్నారు.రీ-సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన మానవ వనరులను ప్రభుత్వం సమకూర్చిందని, 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి లైసెన్సులు జారీ చేశామని, భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది సర్వేయర్లను నియమించామని చెప్పారు. రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి కమతానికి ఖచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక పటాలు సిద్ధమవుతాయని, తద్వారా భూ యాజమాన్యంపై ఎలాంటి వివాదాలకు తావు ఉండదన్నారు. భూ భారతి చట్టం ద్వారా సాగు భూముల రిజిస్ట్రేషన్లకు సర్వే పటం తప్పనిసరి చేసిన నేపథ్యంలో రీ-సర్వే ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారనున్నాయని తెలిపారు.

ఉపేందర్ వీరిశెట్టి
తెలంగాణ కాంగ్రెస్ లీడర్

## గాంధీభవన్లో జరిగిన సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న డాక్టర్. మడికొండ శ్రీను...




కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కై తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారి రాజ్యసభ నామినేషన్‌ను తిరస్కరించిన ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా ఈరోజు రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర కమిటీ చైర్మన్ సిద్దేశ్వర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ చైర్మన్ సునీల్ తన్వార్, జాతీయ కన్వీనర్ కాశిపాక రాజేష్, వీూ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, మీూ నవీన్ యాదవ్, మీూజ బలమూరి వెంకట్, వివిధ కార్పొరేషన్ చైర్మెన్లు, టీపీసీసీ రాష్ట్ర కమిటీ బాద్యులు, టీపీసీసీ ూజ సెల్ రాష్ట్ర కమిటీ వైస్ -చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను గారితోపాటుగా అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిన్న రంగారెడ్డి జిల్లా పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో గల కందుకూరు మండలం కోలన్ గూడా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సోదరుడు బండ వేణుగోపాల్ గారు నూతనంగా దీవీ= ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆహ్వానం మేరకు పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ గారు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా రంగారెడ్డి జిల్లా చైర్మన్గా నియమితులైన క్యారగారి శ్రీధర్ గారిని వేణుగోపాల్ గారు శాలువతో సన్మానించడం జరిగింది. అలాగే లేమూర్ గ్రామానికి చెందిన మండల మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఢిల్లీ శ్రీధర్ గారు కూడా క్యారగారి శ్రీధర్ గారిని సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వీవీజ మాజీ కార్పొరేటర్ గజ్జల రామచందర్ గారు, ముచ్చర్ల గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ సుధాకర్ గారు, తుక్కుగూడ మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కప్పల రాజుగారు, మహేశ్వరం మండల ప్రధాన కార్యదర్శి బుసనగారి స్వామి గారు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బాట రాజుగారు, వీవీజ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్ గారు, సీనియర్ నాయకులు మదరీ భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## మోత్కుపల్లి అన్న చూపిన ప్రేమ ఎప్పటికీ మరువలేను: ఆర్ఎస్ఐ జంగయ్య భావోద్వేగం

**నల్గొండ, జూన్ 20 (అన్వేషణ నేత్రం ప్రతినిధి):**

దళితుల ఆరాధ్య దైవంగా, అణగారిన వర్గాల ఆశాకిరణంగా పేరుగాంచిన మోత్కుపల్లి నర్సింహులు తన నివాసానికి విచ్చేసిన సందర్భంగా నల్గొండ ఆర్ఎస్ఐ తమ్మి జంగయ్యఅనే మాట గుర్తుకు వచ్చి భావోద్వేగానికి గురయ్యారు. దాదాపు 25 ఏళ్లుగా కొనసాగుతున్న తమ ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ మోత్కుపల్లి అన్న పంచిన ప్రేమ, ఆప్యాయత, ఆదరణ జీవితాంతం మరువలేనివని తెలిపారుతన నివాసానికి వచ్చిన మోత్కుపల్లికి జంగయ్య శాలువాతో సన్మానం చేసి, పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంతో ఆప్యాయంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ, మోత్కుపల్లి మంత్రి, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే కాకుండా పదవులు లేని రోజుల్లో కూడా ప్రజల మధ్యే ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించేవారని చెప్పారు. భద్రతా సిబ్బందిగా విధులు నిర్వహించిన రోజుల్లో తనను ఎప్పుడూ “తమ్మి జంగయ్య” అని ఆప్యాయంగా పిలుస్తూ సొంత తమ్ముడిలా చూసుకునేవారని గుర్తు చేసుకున్నారు.ప్రజా సమావేశాలు, రాజకీయ కార్యక్రమాలు, గ్రామీణ పర్యటనల్లో కలిసి పనిచేసిన ఎన్నో సందర్భాలు ఇప్పటికీ తన కళ్లముందు కదలాడుతున్నాయని అన్నారు. మోత్కుపల్లి పిలుపు వినగానే కార్యకర్తలు, సిబ్బంది ఉత్సాహంగా విధుల్లో నిమగ్నమయ్యేవారని తెలిపారు.అంతేకాకుండా, అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో స్వయంగా వచ్చి పరామర్శించి ధైర్యం చెప్పారని, కుటుంబ సభ్యుడిలా అండగా నిలిచారని జంగయ్య భావోద్వేగంతో పేర్కొన్నారు. తన యోగక్షేమాలను తరచూ తెలుసుకుంటూ ఉండే మోత్కుపల్లి ప్రేమాభిమానాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు.“మోత్కుపల్లి నర్సింహులు అంటే నాకు ధైర్యం, నమ్మకం, ఆప్యాయతకు ప్రతీక. దళితుల కోసం ఆయన చేసిన సేవలు, ప్రజల పట్ల చూపిన మమకారం, తనలాంటి సాధారణ కార్యకర్తలపై కురిపించిన ప్రేమ జీవితాంతం గుర్తుండిపోతాయి. ఈ రోజు ఆయన మా ఇంటికి రావడంతో ఎన్నో మధుర జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి. ఆయనతో ఉన్న సన్నిహిత్యం, ఆయన పంచిన ప్రేమ ఎప్పటికీ మరువలేనిది” అని జంగయ్య అన్నారు.ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు కూడా ఆర్ఎస్ఐగా పదోన్నతి పొంది బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న జంగయ్యను అభినందిస్తూ, ఇదే సేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో కొనసాగింది.






నాడు అడవిలో అన్న
నేడు ప్రజల్లో గుండెల్లో కోల్వయిన దేవుడు అన్న
నివ్వు ఆయనతో పోల్చుకుంటే ఎందులో పనికిరానోనివి, కాంగ్రెస్ బిక్షతో గెలిచి కేసీఆర్ కు అమ్ముడు పోయిన చరిత్ర నీది

## నాడు అడవిలో అన్న నేడు ప్రజల్లో గుండెల్లో కోల్వయిన దేవుడు అన్న

నివ్వు ఆయనతో పోల్చుకుంటే ఎందులో పనికిరానోనివి, కాంగ్రెస్ బిక్షతో గెలిచి కేసీఆర్ కు అమ్ముడు పోయిన నీచమైన చరిత్ర నీదిఎమ్మెల్యే విప్ వేముల వీరేశం గారికి పెరుగుతున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేక ఓర్వలేక, నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నవ్ చిరుమర్తి లింగయ్య, చిల్లరగానీ లెక్క చిల్లర వేషాలు వేయకు లింగయ్య నిన్ను రోడ్డుమీద నిలబెడితే బేడకు కూడా నిన్ను ఎవడు డెకడు, ఇది నీ చిల్లర లెక్క, నివ్వు వేముల వీరేశం గారితో పోల్చుకోకు ఎందుకంటే నీకు వీరేషం అన్న కు నక్కకు నాగలోకానికున్న తేడ గుర్తు పెట్టుకో చిల్లర చిరుమర్తి వీరేశం తో పోల్చుకుంటే నీకె నష్టం, నీకు ప్రెస్టేషన్ రావటానికి, నీ పార్టీలో జరుగుతున్న గ్రూప్ తాగాదాలు కారణం కావొచ్చు, అటు మింగ లేక ఇటు మంగళవారం అంటే ఎట్లా లింగయ్య ముందు అటు మింగునీ రాజకీయ భవిషస్తూ ప్రశ్నర్ధాకంగా మారుతుంది అది గుర్తేరిగి ప్రజాదరణ గల నాయకుడు ప్రజల పక్షపాతి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వీరేశం ను విమర్శ చేయడం మానుకో ప్రజలే నీకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తరు గుర్తుపెట్టుకో లింగయ్య



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట







# అఫ్ఘాన్‌పై భారత్ భారీ స్కోరు..!

అఫ్ఘానిస్థాన్‌తో లక్నోలో జరుగుతున్న రెండో వన్డేలో భారత్ బ్యాటింగ్‌లో రెచ్చిపోయింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (154), ఇషాన్ కిషన్ అద్భుత సెంచరీలతో కదంతొక్కడంతో టీమిండియా 49.5 ఓవర్లలో 402 పరుగుల భారీ స్కోరు సాధించింది. రోహిత్ శర్మ 48 పరుగులతో రాణించగా, యశస్వి జైస్వాల్ (4) నిరాశపరిచాడు. ఇషాన్ కిషన్ ఆఖరిలో టీ20 తరహాలో బ్యాటింగ్ చేసి సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. అఫ్ఘాన్ బౌలర్లలో నంగియాలై కరోటే 4 వికెట్లు పడగొట్టాడు. అఫ్ఘానిస్థాన్‌తో జరుగుతున్న రెండో వన్డేలో భారత్ భారీ స్కోరు చేసింది. లక్నో వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన అఫ్ఘానిస్థాన్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో టీమిండియా ఫస్ట్ బ్యాటింగ్‌కు దిగింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఇషాన్ కిషన్ సెంచరీలతో భారత్.. భారీ స్కోరు చేసింది. 49.5 ఓవర్లలో 402 పరుగులకు ఆలౌట్ అయింది.

# మహిళల విశ్వరూపం

మహిళల టీ20 క్రికెట్ ప్రపంచకప్‌లో పరుగుల సునామీ కురుస్తోంది. మైదానంలోకి దిగితే చాలు సిక్సర్లు, ఫోర్ల వర్షంతో బ్యాటర్లు స్టేడియాలను హోరెత్తిస్తున్నారు. తాజాగా ఇంగ్లాండ్, భారత్ జట్లు సృష్టించిన సునామీతో ఐసీసీ ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ చరిత్రలోనే అత్యధిక స్కోర్ల రికార్డులు మారిపోతున్నాయి. మహిళల టీ20 ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక స్కోరు సాధించిన జట్టుగా ఇంగ్లాండ్ ఉమెన్స్ టీమ్ సరికొత్త రికార్డు సృష్టించింది. 2026 జూన్ 12న బర్మింగ్‌హామ్ వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్లు లంక బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టారు. నిర్ణీత 20 ఓవర్లలో కేవలం ఒకే ఒక్క వికెట్ కోల్పోయి ఏకంగా 219 పరుగుల భారీ స్కోరు సాధించారు. ఓవర్ కి 10.95 రన్ రేట్‌తో సాగిన ఈ ఇన్నింగ్స్ ఉమెన్స్ క్రికెట్ హిస్టరీలోనే ఒక మైలురాయిగా నిలిచిపోయింది. బౌండరీల వర్షం కురిపించిన ఇంగ్లాండ్ టీమ్, ఆ మ్యాచ్‌లో ఘనవిజయం సాధించి చరిత్ర పుటల్లోకెక్కింది. కేవలం ఈ ఏడాదే కాదు, గతంలోనూ ఇంగ్లాండ్ జట్టు ఇలాంటి పరుగుల విధ్వంసాన్నే సృష్టించింది. ఈ జాబితాలో రెండో స్థానం కూడా ఇంగ్లాండ్ ఖాతాలోనే ఉంది. 2023 ఫిబ్రవరి 21న కేప్ టౌన్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన వరల్డ్ కప్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. పాక్ బౌలింగ్‌ను చీల్చిచెండాడుతూ 10.65 రన్ రేట్‌తో ఈ స్కోరును నమోదు చేశారు. ఈ మ్యాచ్‌లోనూ ఇంగ్లాండ్ ఘన విజయాన్ని అందుకుంది. ఇక తాజాగా లీడ్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత మహిళల జట్టు సరికొత్త రికార్డును తన పేరిట లిఖించుకుంది. నెదర్లాండ్స్ జట్టుతో జరిగిన ఉత్కంఠభరిత పోరులో టీమిండియా బ్యాటర్లు చెలరేగి ఆడారు.

# సెనెగల్‌పై ఫ్రాన్స్ ఘన విజయం

ఫిఫా వరల్డ్ కప్ 2026 గ్రూప్ దశలో భాగంగా న్యూజెర్సీ వేదికగా జరిగిన పోరులో ఫ్రాన్స్ 3–1 తేడాతో సెనెగల్‌పై ఘన విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో రెండు అద్భుతమైన గోల్స్‌తో మెరిసిన ఎంబాపె, జట్టును గెలిపించడమే కాకుండా ఫుట్‌బాల్ దిగ్గజాల రికార్డులను తిరగరాస్తూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఫస్టాఫ్‌లో సెనెగల్ జట్టు ఫ్రాన్స్‌కు గట్టి సవాలు విసిరింది. కానీ, సెకండాఫ్‌లో ఎంబాపె వ్యూహంతో ఫ్రాన్స్‌ను విజయం వరించింది. సెనెగల్ జట్టు చాలా పక్కా ప్రణాళికతో బరిలోకి దిగింది. ఫ్రాన్స్ కెప్టెన్ కిలియన్ ఎంబాపెను కట్టడి చేయడమే లక్ష్యంగా ఆడింది. ఫలితంగా ఫస్టాఫ్ ముగిసేసరికి ఎంబాపె కేవలం 14 సార్లు మాత్రమే బంతిని తాకగలిగాడు. దీనితో మొదటి 45 నిమిషాల ఆట ఒక గోల్ నమోదు కాకుండానే ముగిసింది. ఇక సెకండాఫ్‌లో ఫ్రాన్స్ జట్టు పక్కా వ్యూహంతో మైదానంలోకి అడుగుపెట్టింది. ఎంబాపె ఒక్కసారిగా తన వేగాన్ని పెంచాడు. 66వ నిమిషంలో జూల్స్ కౌండే నుంచి అందిన ఒక అద్భుతమైన త్రూ–బాల్‌ను ఎంబాపె ఆధీనంలోకి తీసుకున్నాడు. అంతవరకు పెనాల్టీ బాక్స్‌లో బంతిని నియంత్రించడానికి ఇబ్బంది పడిన ఎంబాపె ఈసారి మాత్రం ఎలాంటి పొరపాటు చేయలేదు. అత్యంత చాకచక్యంగా బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపి ఫ్రాన్స్‌కు 1–0 ఆధిక్యాన్ని అందించాడు. తొలి గోల్ వచ్చిన ఉత్సాహంలో ఫ్రాన్స్ మరింత దూకుడు పెంచింది. కొద్దిసేపటికే బ్రాడ్లీ బార్కోలా మరో గోల్ సాధించాడు. దీంతో ఫ్రాన్స్ ఆధిక్యం 2–0కు చేరింది. మ్యాచ్ దాదాపు ముగింపునకు వచ్చేసింది అనుకుంటున్న తరుణంలో, ఇంజూరీ టైమ్‌లో సెనెగల్ ప్లేయర్ గోల్‌గా మలిచాడు. దీంతో స్కోరు 2–1 గా మారి మ్యాచ్‌లో ఒక్కసారిగా ఉత్కంఠ పెరిగింది. దీంతో ఆ మ్యాచ్ డ్రా అవుతుందేమోనన్న ఆందోళనలో ఫ్రాన్స్ అభిమానులు ఉన్నారు. అయితే సెనెగల్ ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు. ఫ్రాన్స్ ఎదురుదాడికి దిగింది. ఎంబాపె కొట్టిన లాంగ్–రేంజ్ షాట్ నెట్‌లోకి దూసుకెళ్లింది. ఈ అద్భుతమైన గోల్‌తో ఫ్రాన్స్ 3–1తో విజయాన్ని ఖరారు చేసుకుంది.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA





# మరింత మెరుగ్గా సింగ్ గీతం గ్రాఫిక్స్

ప్రముఖ దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో నాగ్ అశ్విన్ నిర్మించిన తాజా చిత్రం 'సింగ్ గీతం' జూన్ 12న థియేటర్లలో విడుదలైంది. ఈ సినిమా క్షి రిలీజ్‌లో కొన్ని కీలక మార్పులు చేసినట్లు నాగ్ అశ్విన్ తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. 'ఈ సినిమా ఓటీటీ వెర్షన్.. థియేటర్ వెర్షన్ కంటే భిన్నంగా ఉంటుంది' అని నాగ్‌అశ్విన్ వెల్లడించారు. నిర్మాణదశ చివర్లో ఎదురైన సవాళ్ల గురించి ఆయన ప్రస్తావిస్తూ.. క్లైమాక్స్‌లోని కంప్యూటర్ గ్రాఫిక్స్ ఇంకా మెరుగ్గా ఉండాల్సిందని అనిపించింది. డిజిటల్ విడుదలకు ముందు, గ్రాఫిక్స్‌ని మరింత మెరుగు పరచడానికి మా బృందం యోచిస్తోంది. ఈ చిత్రాన్ని కొన్ని దశాబ్దాల పాటు ప్రేక్షకులు డిజిటల్ వేదికగా ఆదరిస్తూనే ఉంటారు. అందుకే భవిష్యత్తు రోజులకు అనుగుణంగా సాంకేతిక మార్పులు చేయాలని భావించాం' అని పేర్కొన్నారు. ఈ మూవీకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. కథానాయకుడు విజయ్ దేవరకొండ అతిథి పాత్రలో మెరిశారు. ఈ చిత్ర డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ వేదిక 'నెట్‌ఫ్లిక్స్‌కి విక్రయించినట్లు సమాచారం. అయితే దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం ఈ సినిమాకి ప్రేక్షకుల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది. అందువల్ల ఓటీటీలోకి రావడానికి కొంత సమయం పట్టొచ్చని తెలుస్తోంది.

# లాయర్ పాత్రలో కీర్తి సురేశ్

## జులై 24న విడుదల కానున్న సత్తియవాన్ సావిత్రి

ప్రవీణ్ ఎస్. విజయ్ దర్శకత్వంలో, కథానాయిక కీర్తి సురేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కోర్టు రూమ్ డ్రామా చిత్రం 'సత్తియవాన్ సావిత్రి' విడుదల తేదీ ఖరారైంది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ విషయాన్ని కీర్తి తన ఇన్‌స్టా పోస్ట్‌లో వెల్లడించారు. ఈ సందర్భంగా పంచుకున్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇందులో కీర్తి సురేశ్ న్యాయవాదిగా ప్రత్యర్థిని సవాల్ చేస్తున్నట్లు కన్పించింది. ఈ పోస్టర్‌పై అభిమానులు స్పందిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మరో పవర్‌ఫుల్ పాత్రలో కీర్తిని చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నామంటూ కామెంట్లు పెట్టారు. ఈ చిత్రం గురించి దర్శకుడు ప్రవీణ్ ఎస్ విజయ్ ఇటీవల మాట్లాడుతూ.. 'న్యాయానికీ, చట్టానికీ మధ్య తేడా ఉంటుంది. తన భర్త కేసులో భాగమైన సావిత్రి అనే న్యాయవాది కథే ఈ చిత్రం. ఆమె న్యాయం కోసం పోరాడుతుంటే, ఆమె సీనియర్‌కు మాత్రం చట్టమే ముఖ్యం. పరిస్థితుల కారణంగా ఆమె తన సీనియర్‌తోనే తలపడాల్సి వస్తుంది' అని తెలిపారు. 'హార్ట్ బీట్' ఫేమ్ చారుకేశ్ ఇందులో కీర్తి భర్తగా నటిస్తున్నారు. ఇక కీర్తి తదుపరి ఓ భారీ బ్జడెట్ రొమాంటిక్ థ్రిల్లర్ కోసం ప్రముఖ దర్శకుడితో చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ భారీస్థాయిలో రూపొందనుందని, ఇప్పటివరకు చేయని జోనర్‌లో ఆమె కనిపించనున్నారని టాక్. అటు కీర్తి, రాజ్‌కుమార్ రావ్ జంటగా నటించిన 'రఫ్తార్' చిత్రం కూడా విడుదల కానుంది.





# నానీ మూవీలో రుక్మిణీ వసంత్

సప్త సాగరాలు దాటి', 'కాంతార 2' లాంటి విజయవంతమైన చిత్రాలతో దక్షిణాదిలోనే కాక ఉత్తరాదిలోనూ మంచి గుర్తింపు తెచ్చుకుంది నటి రుక్మిణీ వసంత్. ప్రస్తుతం ఆమె చేతుల్లో యశ్ 'టాక్సిక్', ఎన్టీఆర్ 'డ్రాగన్' లాంటి భారీ చిత్రాలున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడామె తెలుగులో మరో కొత్త కబురు వినిపించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. కథానాయకుడు నాని సొంత నిర్మాణ సంస్థ వాల్‌పోస్టర్ సినిమా పతాకంపై నిర్మించనున్న ఓ కొత్త చిత్రం కోసం ఆమెను నాయికగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీన్ని 'దండోరా' ఫేమ్ మురళీకాంత్ తెరకెక్కించనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. ప్రధాన నటుడు ఖరారు కాగానే ఈ సినిమాని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉదని సమాచారం.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434